॥ ధ నుర్మా సో త్స వ ము ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 17.12.2021 ॥

॥ గానం : శ్రీమతి నల్లాన్ చక్రవర్తుల శ్రీదేవి, ప్రముఖ గాయకురాలు. ॥

01. పల్లవి : భూలోకము నందు ముక్తి పొందదలచు జనులారా ।
చాలగ మేమీ వ్రతమును సలుపు క్రమము వినలేదా ॥
॥ భూలోకము ॥

02. చరణం : జగతిని రక్షించు చింత చాలగ క్షీరాబ్ధి యందు ।
యోగనిద్ర సలుపుచుండు ఆదిదేవు కీర్తింతుము ॥
॥ భూలోకము ॥

03. చరణం : ప్రాతః స్నానము జేసియు ప్రార్థింతుము శ్రీనాథుని ।
పెద్దల నుడులను వినెదము పేదల కాపాడెదము ॥
॥ భూలోకము ॥

04. చరణం : విరులను కొప్పున ముడువము క్షీరమ్ముల ముట్ట బోము ।
పరులను గూరిచి కొండెము పలుక మెన్నటికి నైనను ॥
॥ భూలోకము ॥

05. చరణం : కనులను కాటుక బెట్టము కావింపము ఘృతపానము ।
ఈ నియమమ్ముల తోడను ఈడేర్చెద మీ వ్రతమును ॥
॥ భూలోకము ॥

06. చరణం : ఇదియే సమయము మీరలు ఎంతో కౌతుకమున గూడి ।
అద్వితీయమగు నీ వ్రత మానందముతో జేయుడీ ॥
॥ భూలోకము ॥

- - -

॥ ధ నుర్మా సో త్స వ ము ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 17.12.2021 ॥

॥ గానం : డా॥ కొల్లూరు వందన, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ॥

01. పల్లవి : మది సంతసమును గొల్పెడి మార్గశీర్ష మాసమహహా ।
సుందరమగు చంద్రకాంతి మందహాసద్యుతులనీన ।
మందయానలార మీరు మజ్జనములు చేయరారె ॥ ॥ మది ॥

02. చరణం : గోసంపదలను మించిన గోకులంబున ।
వాసి మీర వసియించెడు వ్రజ బాలికలారా ।
కసిదీరగ దండించగ కరమున వేలాయుధమును ।
విసువక ధరియించు నందుని పసి పాపడు కృష్ణుడమ్మా ॥ ॥ మది ॥

03. చరణం : కోమలాంగి ఆ యశోదకు కూర్మి పుత్రుడే ।
శ్యామ సుందరాంగుడే కడు శౌర్యరాశియే ।
ఆ మహాత్ము పాదములను నీమముతోడను గొలిచిన ।
కామితముల దీర్చునట్టి ఘనుడై ఉన్నాడు నేడు ॥ ॥ మది ॥

04. చరణం : కనులనైన చూడనీక కాచువారలే ।
మన అయ్యలె శెలవొసగిన మంచి కాలమే ।
వనజ నేత్రలార మీరు వలదు జాగుసేయనింక ।
మనమలరగ హరిని వేడ మన కోర్కెలు తీరు నేడు ॥ ॥ మది ॥

- - -